

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 25 ఫిబ్రవరి 2024


# జనసేన – తెలుగుదేశం పొత్తును ఆశీర్వదించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు



* బీజేపీ శుభాశీసులు ఉన్నాయి
* వైసీపీ విముక్త రాష్ట్రమే ప్రథమ అజెండా
* పొత్తులో భాగంగా కొన్ని త్యాగాలు తప్పవు
* పార్టీ ఉన్నతి కోసం పని చేసిన వారికి వచ్చే ప్రభుత్వంలో తగిన గుర్తింపు
* ఉమ్మడి అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటించిన శ్రీ పవన్ కళ్యాణ్, శ్రీ చంద్రబాబు నాయుడు
* మొదటి జాబితా 118 సీట్లలో జనసేన 24, తెలుగుదేశం 94 సీట్లలో పోటీ
* జనసేన తరపున తొలుత అయిదుగురి పేర్లను ప్రకటించిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'రాష్ట్ర భవిష్యత్తు కోసం ఏర్పడిన పొత్తు కోసం జనసేన – తెలుగుదేశం పార్టీలు రెండూ ఐక్యతగా పని చేయాల్సిన సమయం ఇది. వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే జనసేన – తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలి. వచ్చే ఎన్నికల్లో ఇరు పార్టీల ఓట్లు రెండు పార్టీల అభ్యర్థులు పోటీ చేసే చోట్ల పక్కాగా బదిలీ జరగాల'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. రెండు పార్టీల ఓట్లు కచ్చితమైన బదిలీ జరిగేలా పటిష్ట ప్రణాళికతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. శనివారం మాఘ పౌర్ణమి.. మంచి రోజు కావడంతో ఉమ్మడి అభ్యర్థుల జాబితాను జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కలిసి విడుదల చేశారు. తొలి విడత విడుదల చేసిన జాబితాలో మొత్తం 118 స్థానాల్లో జనసేన 24 స్థానాల్లో, తెలుగుదేశం పార్టీ 94 స్థానాల్లో పోటీ చేసేందుకు నిర్ణయించాయి. జనసేన నుంచి మొదటగా అయిదుగురు అభ్యర్థుల పేర్లను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రకటించారు. మరో రెండు రోజుల్లో మిగిలిన పేర్లను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదెల నాగబాబు గారు, టిడిపి ఏపీ అధ్యక్షులు శ్రీ అచ్చెన్నాయుడు గారు, మాజీ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "6 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తును ఆలోచించి, వైసీపీ విముక్త రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు వచ్చే ఎన్నికల్లో పొత్తులతో ప్రజల్లోకి వెళ్తున్నాం. ఈ పొత్తుకు బీజేపీ శుభాశీస్సులు ఉంటాయి. పార్టీ ఉన్నతి కోసం నాకు తోడుగా నిలబడిన ప్రతి ఒక్కరినీ మనసులో పెట్టుకుంటాను. గుర్తుంచుకుంటాను. రాష్ట్రం భవిష్యత్తు కోసం, వైసీపీ పాలనను పారదోలడానికి ఏర్పరుచుకున్న పొత్తులో భాగంగా కొన్ని త్యాగాలు తప్పవు. పార్టీ కోసం నిరంతరం కష్టపడిన ప్రతి జనసేన నాయకుడు, జన సైనికులు, వీర మహిళల కష్టాలను, పోరాటాన్ని గుర్తుంచుకుంటాను. వారికి వచ్చే ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం కల్పించే బాధ్యతను తీసుకుంటాను. జనసేన 24 సీట్లలోనే పోటీ చేస్తోందని భావించకండి. మూడు పార్లమెంటు సీట్ల పరిధిలోని 21 స్థానాల పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తున్నామని భావించాలి. వైసీపీ పాలనలో నాశనం అయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. జనసేన – తెలుగుదేశం పార్టీల పొత్తును ప్రజలు మనస్ఫూర్తిగా ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారు.

* సిద్ధంగా ఉండండి... ఆపలేని యుద్ధం ఇస్తాం

సిద్ధం.. సిద్ధం అంటూ రోజూ వైసీపీ నాయకుడు చావగొడుతున్నాడు. సిద్ధంగా ఉండండి... మీకు ఆపలేని యుద్ధం ఇవ్వబోతున్నాం. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి తరఫున బలంగా పోరాడే యుద్ధం ఇస్తాం. కచ్చితంగా పేదవాడి బతుకులను బాగు చేసే విధంగా పోరాటం చేస్తాం. వచ్చే ఎన్నికల్లో మన కూటమి గెలవబోతోంది. దీనిలో సందేహం లేదు" అన్నారు.


* సంపూర్ణ సహకారంతో వైసీపీ పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయాలి : శ్రీ చంద్రబాబు నాయుడు

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ "రాష్ట్రాన్ని వైసీపీ కంబంధ హస్తాల నుంచి విముక్తం చేసేందుకు తెలుగుదేశం – జనసేన పార్టీలు సంపూర్ణంగా సహకరించుకొని ముందుకు వెళ్లాల్సిన సమయం ఇది. రాజకీయ స్వార్థం కోసం ఏర్పడిన పొత్తు కాదు.. రాష్ట్ర భవిష్యత్తు కోసం తీసుకున్న పొత్తు నిర్ణయం. ప్రజా వేదిక విధ్వంసంతో మొదలైన ఈ పాలన ప్రజా జీవితాలను విధ్వంసం చేసింది. ఇలాంటి పరిపాలనకు స్వస్తి పలకాల్సిన అవసరం ప్రజలకు ఉంది. ప్రకటించిన అభ్యర్థులను వివిధ రకాల సర్వేలు, నివేదికలు తర్వాత ప్రజలందరి ఆమోదంతోనే ఎంపిక చేశాం. దాదాపు 1.1కోట్ల మంది అభిప్రాయాలను తీసుకున్నాం. ప్రజల్లో ఈ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఉంది. రాష్ట్రంలో స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. పత్రికల మీద దాడులు, అధికారులపై బెదిరింపులు సర్వ సాధారణం అయ్యాయి. నా రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత అరాచక పాలనను వైసీపీ పాలనలో చూశాను. ప్రశ్నించే వారిపై కక్ష కట్టి దాడులు చేస్తున్నారు. ప్రజల ఆస్తులను దోచుకునే పరిస్థితి వచ్చింది. ప్రజల భవిష్యత్తు కోసం తీసుకున్న పొత్తుల నిర్ణయం వల్ల ఈసారి ఆశించిన ప్రతి ఒక్కరికీ సీటు రాకపోవచ్చు. వారికి తగిన విధంగా అండగా నిలుస్తాం. వచ్చే ఎన్నికల్లో ఈ దుర్మార్గ పాలనను పారదోలాలంటే ప్రజలంతా ఏకమై తిప్పికొట్టాలి" అన్నారు.

* శ్రీ పవన్ కళ్యాణ్ ప్రకటించిన జనసేన పార్టీ తరపున అసెంబ్లీకి పోటీ చేసే అయిదుగురు అభ్యర్థులు

1. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు – తెనాలి
2. శ్రీ కొణతాల రామకృష్ణ గారు – అనకాపల్లి
3. శ్రీమతి లోకం మాధవి గారు – నెల్లిమర్ల
4. శ్రీ పంతం నానాజీ గారు – కాకినాడ రూరల్
5. శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు – రాజానగరం















# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 ఫిబ్రవరి 2024









## జనసేన ప్రచార రథాలు ప్రారంభించిన నాగబాబు

శతఘ్ని న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున ప్రచారం నిర్వహించేందుకు ఎన్ఆర్ఐ శ్రీ కొట్టే ఉదయ్ భాస్కర్ సమకూర్చిన ప్రచార రథాలను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదెల నాగబాబు గారు ప్రారంభించారు. శనివారం సాయంత్రం, మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 వాహనాలకు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ కొట్టే ఉదయ్ భాస్కర్ ను అభినందించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు చేరువ చేస్తూ వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కూటమి విజయానికి దోహదపడాలని ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉదయ్ భాస్కర్ సోదరులు శ్రీ కొట్టే వెంకట్రావు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం సభ నిర్వహణకు జనసేన – తెలుగుదేశం సమన్వయ కమిటీ

శతఘ్ని న్యూస్: ఈ నెల 28వ తేదీన తాడేపల్లిగూడెంలో నిర్వహించే జనసేన – తెలుగుదేశం బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సమన్వయ కమిటీ ఏర్పాటైంది. 10మంది సభ్యులతో ఈ కమిటీ ఉంటుంది.

| తెలుగుదేశం నుంచి | జనసేన నుంచి |
|---|---|
| శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు | శ్రీ కొటికలపూడి గోవిందరావు |
| శ్రీ కొల్లు రవీంద్ర | శ్రీ కందుల దుర్గేష్ |
| శ్రీ నిమ్మల రామానాయుడు | శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ |
| శ్రీ ఎం.వి.సత్యనారాయణ రాజు | శ్రీ పత్సమట్ల ధర్మరాజు |
| | శ్రీ చాగంటి మురళీకృష్ణ |
| | శ్రీ రత్నం అయ్యప్ప |

## గంగులయ్య సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: పాడేరు, జనసేనపార్టీలో చేరిన డబ్బాపుట్టు గ్రామం, శుక్రవారం డబ్బాపుట్టు గ్రామస్తుల పిలుపుమేరకు ఆ గ్రామంలో జనసేనపార్టీ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య మరియు పాడేరు మండల నాయకులు సమావేశవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో డా.గంగులయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్నది మన గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నది.పాలక ప్రభుత్వ నాయకులు మీ గ్రామాల్లో ఓట్లకోసం వస్తే సగటు సామాన్య గిరిజనుడిగా ప్రశ్నించేతత్వం కలిగి ఉండాలన్నారు. దశాబ్దాల తరబడి మోసపుచ్చే విధానాలతో ఇవాళ గిరిజన ప్రాంతమంతట తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. వైసీపీ ఇన్చార్జ్ మత్యరాస విశేశ్వరరాజు ఎస్టీ కమిషన్ లో సభ్యులుగా ఉన్నప్పుడే బోయవాల్మీకి తీర్మానం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చేశారు. అలాగే మన ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పదవుల్లో ఉన్నప్పుడే ఇవన్నీ జరిగింది. ప్రస్తుతం డిఎస్సీ కోసం గిరిజన నిరుద్యోగ యువత జీవో నెం 3ని కూడా ఇదే ప్రభుత్వ హయాంలో కోల్పోయాం. మన నాయకులు అధికారంలో ఉన్నప్పుడే గిరిజన హక్కులు, చట్టాలు కోల్పోతుంటే రాబోవు ఎన్నికలకు ఏ నైతిక విలువలతో మళ్ళీ ఓటువేయండని అడుగుతారు. పదవుల కోసం ఎంతకైనా దిగజారతారు మన గిరిజన వైసీపీ నాయకులు. వారి స్వలాభం కోసం గిరిజన జాతి నాశనం గిరిజనుల చేత తెలివిగా చేయించడం వైసీపీ కుతంత్ర రాజకీయాలకు నిదర్శనమన్నారు ఇది కేవలం గిరిజన ప్రజలకు రాజకీయ చైతన్యం లేకపోవడమే వారి మోసాలకు ప్రధాన కారణమన్నారు.ఈ సందర్భంగా డబ్బపుట్టు గ్రామస్తులు జనసేనపార్టీ సిద్ధాంతాలు లక్ష్యాలు నచ్చి పార్టీలో చేరారు. వారికి డా.గంగులయ్య పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశానికి చేరికలకు కృషి చేసిన పాడేరు జనసేన మండల నాయకులైన ముదిలి సుబ్బారావు, సుర్ల సుమన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మజ్జి సత్యనారాయణ, సాలేబు అశోక్, జంగిడే రాజ్ కుమార్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.








## బత్తుల విజయానికి సమిష్టిగా కృషిచేద్దాం: బొడ్డు వెంకటరమణ చౌదరి



శతఘ్ని న్యూస్: రాజానగరం, జనసేన – తెలుగుదేశం పార్టీల పొత్తులో భాగంగా శనివారం మొదటి అభ్యర్థుల లిస్టును జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రకటించిన సందర్భంగా రాజానగరం అసెంబ్లీ స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయిస్తూ బత్తుల బలరామకృష్ణ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ ప్రకటించిన సందర్భంలో జనసేన–తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కోరుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను, కార్యకర్తలను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఇరు నేతలు ఉమ్మడి ప్రణాళికతో, ఉమ్మడి మేనిఫెస్టోతో, ప్రణాళికాబద్ధంగా కార్యచరణను రూపుదిద్దుకుని రానున్న ఎన్నికల కోసం ముందుకు సాగుదామని ఇరు నేతలు మాట్లాడుకోవడం, అలానే రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ విజయానికి సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన-టీడీపీ ఉమ్మడి ప్రజా ప్రభుత్వంలో క్రీడారంగానికి పెద్దపీట వేస్తాం




శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సెపక్ తక్రా క్రీడా పోటీలలో రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ జిల్లాల క్రీడాకారుల పాల్గొన్నారు. పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు రెండు రోజులపాటు భోజన సదుపాయాన్ని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవానితో కలిసి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి క్రీడా రంగాన్ని ప్రోత్సహించడం, క్రీడాకారులకు అండగా ఉండడంలో జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. రేపు రాబోయే జనసేన–తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంలో క్రీడా రంగానికి పూర్తిస్థాయిలో అన్ని వసతులు కల్పించి ప్రోత్సహిస్తాం. వైయస్సార్సీపి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తామని చెప్పి కోట్ల రూపాయలు నిధులు కేటాయించి ప్రకటనలతోనే కాలయాపన చేసి నాసిరకమైన ఆట వస్తువులు వారికి అందించి క్రీడారంగాన్ని ముంచేసింది. క్రీడారంగాన్ని అభివృద్ధి చేసిన పరిస్థితి లేదు. కాబట్టి కాలయాపన చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పి రాబోయే రోజుల్లో జనసేన–తెలుగుదేశం ఉమ్మడి పరిపాలనలో క్రీడా రంగానికి పెద్దపీట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 ఫిబ్రవరి 2024









## జనసేన-టిడిపి పాలన కోరుకుంటూ వైసిపి నుంచి జనసేనలో చేరిక - కోన తాతారావు

శతఘ్ని న్యూస్: గాజువాక, జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు గాజువాక నియోజవర్గం ఇంచార్జ్ కోన తాతారావు ఆధ్వర్యంలో 71వ వార్డు నుంచి 50 మంది వార్డు అధ్యక్షులు బేతు చైతన్య కృష్ణ, మహిళా నాయకురాలు ఇందిరా ప్రియదర్శిని సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. పేదలు, సామాన్య ప్రజల సంక్షేమమే ఆలోచనతో ఉన్న జనసేన పార్టి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వెంట నడిచేందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ వైసిపి దాష్టిక పాలన అంతం అవుతుందని, పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్న కష్టాల పై పూర్తి అవగాహన ఉందని, ప్రజలు సుఖసంతోషాల తో గడిపే రోజులు జనసేన-టిడిపి పాలనలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దాసరి జ్యోతి రెడ్డి, గవర సోమశేఖర్, యడిడ భార్గవ్, నామాల అర్జున్ పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే జనసేన-టీడీపీ కూటమిపై విమర్శలు



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: జనసేన-టీడీపీ ఉమ్మడి ఎజెండాతో ముందుకు వెళుతున్నాయని, పొత్తుల పట్ల, సీట్ల పట్ల భవిష్యత్తు కార్యచరణపట్ల స్పష్టమైన విధానం ఉందని, ఈ పొత్తులు, కూటమిపై విమర్శలు చేసే వైఎస్సార్ సీపీ నాయకులు అంథోపాతానికి దిగజారుతున్న తమ పార్టీ ప్రతిష్టపై దృష్టి సారిస్తే మంచిదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజీ చెప్పారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముందుగా జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా ప్రత్తిపాటి పుల్లారావును ప్రకటించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. చిలకలూరిపేట నుంచి ప్రత్తిపాటి పుల్లారావును అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని, ఉమ్మడిగా ఎంపికైన ప్రత్తిపాటి పుల్లారావుకు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన-టీడీపీ కలిస్తే తమ పార్టీకి పుట్టగతులు ఉండవని, ప్రజా క్షేత్రంలో గెలవడం కష్టం కాబట్టే ప్రతి రోజూ వైఎస్సార్ సీపి నాయకులు బురదజల్లుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఓటమి ఖరారైన వైఎస్సార్ సీపీ నాయకులు కూటమి పొత్తులు విఫలమవ్వాలని దింపుడు కల్లెం ఆశతో ప్రతి రోజూ కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండి పడ్డారు. భవిష్యత్తు ఏమిటో వైఎస్సార్ సీపీ నాయకులకు కళ్లకు కనబడుతుందని, ఓటమి పొందుతున్నామన్న ఆందోళనలో పచ్చి ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. 24 సీట్లే ఇచ్చారని ఏద్దేవా చేస్తున్న వైస్సార్సీపీ రాబోయే ఎలక్షన్ లో 24 సీటు కూడా గెలుపొందలేరని ఎదేవా చేసారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది జనసేన-టీడీపీ కూటమి అని తెలిసి వైఎస్సార్ సీపీ నుంచి ఎంతో మంది నాయకులు, ఎమ్మెల్యేలు పార్టీ వీడి పోతున్నారని, ప్రతి నియోజకవర్గంలోనూ వైఎస్సార్ సీపీలో పెరిగిన విభేదాలు, కుమ్ములాటలు పెరిగి పోయాయని ఆరోపించారు. ఎన్నికల తరుణంలో పతనావస్థలో ఉన్న పార్టీ సరిచేసుకోవాల్సిన వైఎస్సార్ సీపీ నాయకులు పక్క పార్టీలో లోపాలు చూడటం అంటే వారి మానసిక స్థితి ఏలా ఉందో అర్ధం అవుతుందన్నారు. సుస్పష్టమైన కార్యాచరణతో ప్రజల భవిష్యత్తును బంగారుమయం చేయటానికి జనసేన-టీడీపీ ముందుకు సాగుతున్నాయని, ప్రజల మన్నలతో, ఆశీస్సులతో కుటమి ఘన విజయం సాధించి అధికారం చేపట్టబోతుందని వెల్లడించారు.

## చిరంజీవి అన్నదాన సత్త్రంలో పాల్గొన్న బొంతు రాజేశ్వరరావు




శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, అంతర్వేది గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవ శుభ సందర్భంగా చిరంజీవి అన్నదాన సత్రం అరవపాలెం వారు ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ఉలిశెట్టి లక్ష్మణ్ దంపతులను సన్మానించి భక్తులకు జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనంద్ రాజు, బట్టేలంక ఎంపిటిసి సుబ్రహ్మణ్యం శివ జ్యోతి, మలికిపురం ఎంపీటీసీ జక్కంపూడి శ్రీదేవి వాసు, యెరుబండి చిన్ని, బోనం సాయి, బాబీ నాయుడు, విజయ్, కిషోర్, వీర మహిళలు జ్యోతి, సత్య, అంజన, యమున, శాంతి తదితరులు భోజనాలు వడ్డించడం జరిగింది.

## డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం 45వ వారం



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో, జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేశ్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి పిఠాపురం నియోజకవర్గము జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసు ఏర్పాటుచేసిన శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం నందు గత 44 వారాలుగా ప్రతి శనివారంరైతులకుఅన్నసదుపాయమునుకల్పించుచున్నారు. ఈకార్యక్రమంలోభాగంగా 45వ వారం శనివారం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి అన్నపానీయం సదుపాయము కల్పించారు. ఈ కార్యక్రమంలో సాయిప్రియసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు & తూర్పుగోదావరిజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు స్వయంగా అన్నపానీయాలను వడ్డించారు. అనంతరం రైతులతో కలిసి ఉచిత అన్నపానీయసదుపాయంపై తమ తమ అభిప్రాయాలను అడిగి తెలుసుకోన్నారు. జ్యోతుల శ్రీనివాసుతో పాటు పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, చేబ్రోలు గ్రామ జనసేన నాయకులు గంటా గోపి, సఖినాల లచ్చబాబు, దుర్గాడ గ్రామానికి చెందిన జ్యోతులసీతరాంబాబు, వెలుగుల వాసు, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను, విప్పర్తి కృపాకర్ తదితరులుఆహారపా నీయ వడ్డనలో తమ సేవలను అందిస్తున్నా శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు ప్రత్యేకమైన సేవలు అందిస్తూన్నారు, సాయిప్రియ సేవాసమితి కార్యక్రమానికి సేవలందిస్తున్నారని వారిని జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా జనసేన మండల కార్యాలయ ప్రారంభోత్సవం






శతఘ్ని న్యూస్: పెదకూరపాడు మండలంలో శనివారం ముసాపురం, లింగంగుంట్ల గ్రామాలలో జెండా దిమ్మెలు ఆవిష్కరణ మరియు పెదకూరపాడులో జనసేన పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమానికి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, చట్టాల శ్రీనాథ్, పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్త యర్రంశెట్టి రామకృష్ణ, శాఖమూరి శ్రీను, బిల్లూరి సురేష్, మరియు అన్ని మండలాల అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు వీరమహిళలు, జనసైనికులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమం పెదకూరపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మల్లెల వెంకట చలపతిరావు మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 25 ఫిబ్రవరి 2024




## వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసింది

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల: పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల మండలంలోని గరికిపేట గ్రామంలో శ్రీమతి లోకం మాధవి గారు గడపగడపకి పర్యటించారు, గ్రామస్తులతో మాట్లాడుతూ ఈ దుష్ట పాలన ని ప్రాలద్రోలి ప్రజా పాలనకు నాంది పలకాలని కోరారు. ఎన్నికల ముందు వచ్చి చేయలేని వాగ్దానాలు ఇచ్చినందువలనే నియోజకవర్గంలో అభివృద్ధి కుంటునబడిందని ప్రజలకి తెలియజేశారు. ఆయా గ్రామాలలో డిగ్రీ చదువుకున్న నిరుద్యోగులకు ఉన్నారు మరియు రోడ్లు, కాలువలు, వీధి దీపాలు సరిగా లేవని, పథకాలు అమలు తీరులో అధికార వైసిపి ప్రభుత్వం పక్షపాతి తీరు వ్యవహరిస్తుందని ప్రజలు వాపోయారు వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత అధికార వైసిపి ప్రభుత్వానికి పొరపాటున కూడా ఓటు వేయమని ప్రజలు వాపోయారు. శ్రీమతి లోకం మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగా పనితీరు అసలేమీ బాగాలేదని అర్హులైన లబ్ధిదారులకు పథకాలు చేరటం లేదు మరియు వితంతువులకు వృద్ధులకు పెన్షన్లు రావటం లేదు. మెరుగైన పరిపాలన సామాజిక న్యాయం జనసేనతోనే సాధ్యమని ప్రతి ఒక్క కుటుంబాన్ని నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ నిష్పక్షపాతంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

## కిరణ్ కు ఆర్థిక సహాయం అందించిన పోతిన మహేష్



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ పశ్చిమ నియోజకవర్గం 42వ డివిజన్లో పర్యటిస్తున్నప్పుడు హెచ్ బి కాలనీలో సి హెచ్ కిరణ్ ఆరోగ్యం బాలేదని తెలుసుకోని వారికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భోరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ అర్బన్ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, జనసేన పార్టీ నాయకులు అల్లాబక్షు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## యాడికి పట్టణంలో పర్యటించిన జెసి, జనసేన శ్రీకాంత్



శతఘ్ని న్యూస్: తాడిపత్రి: బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం యాడికి పట్టణం, టీచర్స్ కాలనీ, శాంతి నగర్ లో తాడిపత్రి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ జెసి అష్మిత్ రెడ్డి గారు పర్యటించి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జెసి అష్మిత్ రెడ్డి వెంట తాడిపత్రి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త కదిరి శ్రీకాంత్ రెడ్డి, నరసింహాచారి ఉన్నారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, జెసి అనుచరులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేవాగుణం, నాయకత్వ లక్షణం కలగలిపితే పవనిజం

శతఘ్ని న్యూస్: తిరుపతి, పవనిజం అంటే సేవాగుణం, నాయకత్వ లక్షణం కలిగి ఉండటమే పవనిజం అన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. శనివారం తిరుపతిలో బెంగుళూరు పవన్ కళ్యాణ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పదో తరగతి విద్యార్థులకు కిట్ లు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలన్న పవన్ కళ్యాణ్ ఆలోచనలు పుణికి పుచ్చుకొని యువత ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. సేవతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా యువతకు చాలా అవసరం అన్నారు. సమాజ ప్రక్షాళన కోసం పవన్ కళ్యాణ్ నటించిన ఎన్నో సినిమాలను కోట్లాది మంది యువత ఎలా ఆదరించిందో రాజకీయ ప్రక్షాళన కోసం ఆయన చేస్తున్న పోరాటానికి యువత అంతా ఆయనతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ అంటేనే ధైర్యం అని, యువత ఆ ధైర్యాన్ని పుణికి పుచ్చుకొని నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవాలన్నారు. బెంగుళూరు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అవినాష్ రాయల్ మాట్లాడుతూ అన్ని పార్టీలు ఓటర్లకు ప్రలోభాలు పంపిణీ చేసి రాజకీయం చేస్తుంటే పవన్ కళ్యాణ్ అభిమానులైన తాము మాత్రం టెన్త్ విద్యార్థులకు పరీక్షల కిట్ లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఆనంద్, బాటసారి, నగర కమిటీ లక్ష్మి, కిరణ్ కుమార్, రవి, హేమంత్, కిరణ్ పురుషోత్తం, పురుషోత్తం రాయల్, సాయి, నవీన్, మనోజ్, బెంగళూరు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అవినాష్ అవినాష్ వంక – అధ్యక్షుడు , అవినాష్ రాయల్ – వైస్ ప్రెసిడెంట్, సాయి వినయ్ – సెక్రటరీ, నరసింహ – సంయుక్త కార్యదర్శి, యాసిన్ – కోశాధికారి, ఫైజాన్, షేక్ ఫిజల్, అనంత కళ్యాణ్, జ్యోతిష్, శివుడు, నవీన్, అన్వేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ ఇసుక తరలింపును ఖండిస్తూ జనసేన, టిడిపిల నిరసన



శతఘ్ని న్యూస్: రాజంపేట మండల పరిధిలోని బాలరాజు పల్లి వద్ద ఇసుక రీచ్ నందు పర్యటన చేసిన జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ భహుదా నదీ పరీవాహక ప్రాంతంలో బాలరాజుపల్లి వంతెనకు ఇరువైపులా దాదాపు 10 కిలోమీటర్ల మేర 50 అడుగుల లోతు మిషనరీ లతో ఇసుకను తోడి ఇతర దూరప్రాంతాలకు ప్రకృతి రిత్యా కొండలను సైతం చీల్చి ఇసుకను వందలాది వాహనాలు ద్వారా ప్రాతినిధ్యం తరలించడానికి మరీ తూములు పెట్టి మట్టితో రోడ్డు ఏర్పాటు చేసి వారి సొంత ఆదాయ వనరులు పెంచుకోవడానికి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జీవో పేరు చెపుతూ అక్రమంగా తరలిస్తున్న వైఖరిని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధుల అడ్డగోలు దోపిడీని తప్పుపడుతూ పలువురు జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత రామచంద్రయ్య, యన్ ఆర్ ఐ వెంకటయ్య ఓబునాథ్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం రూరల్ మండలం, ఈదరపల్లిలో శనివారం తెల్లవారుజామున 4 గంటలకు మద్దింశెట్టి రాంబాబుకు చెందిన తాటాకుఇల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో వారు సర్వస్వం కోల్పోయారు. ఆపరేషన్ నిమిత్తం అప్పుగా తెచ్చుకున్న డబ్బులు అగ్నిలో కాలిపోయి బూడిద అయిపోయాయని, రోడ్డున పడ్డామని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొప్పుల నాగమానస, తెలుగుదేశం నాయకులు అడపా సత్తిబాబు చేరుకున్నారు. అగ్ని బాధితుల కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నాగ మానస మాట్లాడుతూ.. జనసేన పార్టీ తరపున వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 25 ఫిబ్రవరి 2024






## శ్రీకాళహస్తిలో విచ్చల విడి కబ్జాలు

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విచ్చల విడిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి అండతో వైసీపీ పార్టీ అనుచరులు శ్రీకాళహస్తి పట్టణంలో ప్రభుత్వ భూములు, ఆర్.అండ్.బి రోడ్డు , కాలువ పరుంబోకు స్థలాలు, పేదల భూములు కబ్జాలు చేస్తున్నారని స్థానిక ప్రజలు జనసేన పార్టీ దృష్టికి తేవడంతో, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ లో పర్యటించి, కబ్జాలు జరిగిన స్థలాలను పరిశీలించారు. శ్రీకాళహస్తి నుండి పిచ్చాటూరు కి వెళ్ళే రోడ్డు పైన రాజీవ్ నగర్ కాలనీ నందు ఆర్.అండ్.బి రోడ్డు, కాలువ పరుంబోకు స్థలాలు ఎమ్మెల్యే అండతో పట్టపగలే కబ్జాలు చేసి కాంప్లెక్సులు కట్టి లక్షలకు అమ్మేస్తున్నారని అక్కడ ఉన్న ప్రజలు వినుత దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వినుత గారు మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో కబ్జాలకు గురైన ప్రతి సెంటు స్థలాన్ని వెనక్కి తీసుకుంటామని తెలిపారు. విచ్చల విడి కబ్జాలు చేసిన ప్రతి ఒక్కరినీ కోర్టు బోను ఎక్కిస్తామని తెలిపారు. కబ్జా స్థలాలను కొనుగోలు చేసి నష్ట పోయిన బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్రశేఖర్, నాయకులు రవి కుమార్ రెడ్డి, రాజ్య లక్ష్మి, పేట చిరంజీవి, నక్కా ప్రసాద్, శారద, గురవయ్య, ఉదయ్, హేమంత్ గౌడ్, దినేష్, జనసైనికులు బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్యులు బ్రతికేదెలా..?

శతఘ్ని న్యూస్: అనంతపురం, శనివారం నాడు జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 36వ రోజు 39వ డివిజన్ లోని లక్ష్మి నగర్ లో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె దృష్టికి వచ్చిన పలు అంశాలను ప్రస్తావిస్తూ ఈ వైకాపా ప్రభుత్వ హయాంలో పేద,మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన లేక పెరుగుతున్న నిత్యావసర వస్తువులను కొనలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గత ప్రభుత్వ హాయంతో పోల్చితే ప్రస్తుత వస్తువుల ధరలు మూడు రెట్లు పెరిగాయని దీనికి తోడు ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం అందించాల్సిన బ్యాల్లు, చక్కర మొదలగు నిత్యవసర వస్తువులను ప్రజలకు అందించకుండా కేవలం బియ్యం మాత్రమే అరకొర ఇస్తు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అంటూ, దయచేసి ప్రజలు ఈ విషయాలన్నీ గమనించి జనసేన-టీడీపీ పార్టీలకు ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## పోతుల రామారావుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం,టంగుటూరు మండలంలో శనివారం మాజీ శాసనసభ్యులు పెద్దలు గౌరవనీయులు పోతుల రామారావు గారిని మర్యాదపూర్వకంగా వారి నివాసం వద్ద కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కలిసారు. కొండపి నియోజకవర్గంలో ముఖ్యంగా టంగుటూరు మండలంలో రాజకీయ పరిస్థితులు, రాజకీయ అనుభవాలు, విధివిధానాలు, అభివృద్ధి మరియు అవినీతి నాయకుల పనితీరు, సూచనలు సలహాలు దిశా నిర్దేశం చేస్తూ ముఖ్యమైన అంశాలను పోతుల రామారావు జనసేన పార్టీ నాయకులకు తెలియజేశారు. కొండపి నియోజకవర్గంలో అవినీతిని ఎండకడుతూ, అవినీతికి ఆక్సిజన్ అందకుండా చేసి, నిజాయితీని నియోజకవర్గం మొత్తం వ్యాపింపచేస్తూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తాము, ప్రజలను ఇబ్బంది పెడుతూ అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరి అవినీతి చిట్టా అధికారుల ముందు పెట్టి శిక్షపడే విధంగా చేసే బాధ్యత జనసేన పార్టీ తీసుకుంటుందని కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐయినాబత్తిన రాజేష్(సింగరాయకొండ), గూడా శశిభూషణ్(జరుగుమల్లి), సయ్యద్ కాజా హుస్సేన్, అత్యల సురేష్ బాబు(టంగుటూరు), లింగంగుంట చంద్రవాస్(టంగుటూరు), బడుగు నాగార్జున, నూతలపాటి సురేష్, అవినాష్ లు పాల్గొన్నారు.

## శ్రీధర్ రెడ్డి, పొంగూరు నారాయణను కలిసిన గునుకుల కిషోర్

శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు విడుదలైన ఉమ్మడి జాబితాలో నెల్లూరు సిటీ మరియు రూరల్ లో పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, అదే విధంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన నాయకులు, జనసేన వీరమహిళలు కలిసి పనిచేసి ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా పోరాడతామని తెలపడం జరిగింది.




## ఇసుక అక్రమ రవాణాపై జగనాసుర 10 తలలతో జనసేన వినూత్న నిరసన




శతఘ్ని న్యూస్: కోవూరు నియోజకవర్గం, మినగళ్ళు గ్రామం జిల్లాలో ఒక్కచోట కూడా అక్రమ తవ్వకాలు అనుమతి లేదని కలెక్టర్ పత్రికా ప్రకటన లెక్క చేయక యదేచ్ఛగా జిల్లాలో భారీ యంత్రాలతో పెద్ద పెద్ద ట్రక్కులతో తరలింపు. ఇసుక అక్రమ రవాణా ప్రశ్నిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కోవూరు నియోజకవర్గ, మినగళ్ళు వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకపక్క ఎన్జీటీ అనుమతులు ఉల్లంఘించి యదేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఎవరూ పట్టించుకోకపోవడం తో పర్యావరణ విపత్తులను పట్టించుకోకుండా ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. ఒక మినగల్లులోనే జియో టాక్ ఒక స్థలంలో ఉండగా నాలుగు ప్రదేశాల్లో విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తున్నారు. అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నిస్తే సిబ్బంది దాడికి పాల్పడుతున్నారు. కలెక్టర్ చూస్తే జిల్లాలో ఎక్కడ అక్రమ తవ్వకాలు జరగటం లేదన్నారు. సంబంధిత అధికారులకు కాల్ చేస్తే అనుమతులు ఉన్నాయ్ అంటున్నారు కానీ అవి ఎక్కడ ఉన్నాయో తెలుపడం లేదు. గత నాలుగు రోజులుగా వస్తున్న కథనాలలో నిజం లేదు అక్రమ రవాణా ఇంకా జరుగుతూనే ఉంది అని చూపించే విధంగా జనసేన పార్టీ తరఫున ఈరోజు ఈ సహజ వంతల విపత్తును గుర్తుచేస్తూ ఈ కార్యక్రమం చేపట్టామని, నది మధ్యలో అక్రమంగా తవ్వుతున్న ఈ ఇసుక అక్రమ రవాణా వల్ల నదుల ప్రవాహం దారి మళ్ళి గ్రామాల పరిస్థితి గ్రామాలు మునిగిపోయే పరిస్థితి ఉన్నా లెక్కచేయకుండా విపత్తులను లెక్కచేయకుండా ఈ అక్రమ రవాణా చేస్తున్న వైసీపీ నాయకులను సార్వత్రిక ఎన్నికల్లో తరిమికొట్టాల్సిందిగా పిలుపునిస్తున్నాం. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అక్రమంగా దోచుకు తిరని వైసిపి పెత్తందారులు బలపడుతున్నారు. గ్రామాల నిధులు గల్లంతు చేయడమే కాకుండా గ్రామాలలో గుల్ల చేస్తూ విపత్తులకు కారణాలు అవుతున్న ఇసుక అక్రమ తవ్వాలని తవ్వకాలను వెంటనే ఆపాలి. అభివృద్ధి కాంక్షించి ప్రజా ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ ని గెలిపించాల్సిందిగా పిలుపునిస్తున్నాం. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించి రావణ కాష్టంలా ఉన్న ప్రభుత్వాన్ని కాపాడాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,కోవూరు నియోజకవర్గం జనసైనికులు సాయి గౌడ్, సాయి, హేమచంద్ర యాదవ్, ప్రశాంత్ గౌడ్, మౌనిష్, కేశవ, కార్తీక్, శ్రీను, వర తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 ఫిబ్రవరి 2024







## జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక 31 వ డివిజన్ గొల్లల రామాలయం, సూర్యనారాయణపురం నందు కరెంట్ బిల్లు పెంచిన జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈజగన్మోహన్ రెడ్డి గత నాలుగేళ్ళ పదినెలల కాలం దేనికి సిద్ధం ఉన్నాడంటే 8 సార్లు కరెంట్ బిల్లులు పెంచడానికి అని అర్ధం అనీ, మళ్ళీ అవకాశం వస్తే ఈసారి 16 సార్లు పెంచుతానటాడనీ అందుకే ప్రజలందరూ ఒకటే చెపుతున్నారు జగన్మోహన్ రెడ్డిని దింపడానికి సిద్ధంగా ఉన్నామని. ఈవాళ కరెంటు వాడాలంటే భయపడిపోతున్నామనీ కారణమేంటంటే ఎప్పుడు ఎంత రేట్లు పెంచుతారో అనే భయమే కాకుండా ఉగ్గుపాలు తాగినప్పటి కాలంలో వాడకానికి రేట్లు పెంచామని ఇప్పుడు వసూలు చేస్తారనీ అన్నారు. దీనికితోడు కరెంటు బిల్లుతో అమ్మఒడి వగైరా వగైరా సంక్షేమ పథకాలను ఎందుకు ముడిపెడుతున్నారని నిలదీసారు. ఇళ్ళు లేని వీళ్ళు తల్లీ తంటండ్రి పిల్లలు కూతుల్లు అందరూ ఒకేచోట కాపురాలు చేసుకుంటూ జీవిస్తారనీ 3 తరాల కుటుంబాలు ఉన్నప్పుడు అయ్యే కరెంటు వాడకాన్ని సాకుగా చూపెట్టి పథకాలకి అనర్హులుగా తొలగిస్తే ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. జనసేనపార్టీ ఒకటే చెపుతోందనీ కరెంటు బిల్లులకీ సంక్షేమ పథకాలకీ ఎటువంటి సంబంధంలేకుండా చేస్తామనీ, అలాగే రానున్న రోజులలో కరెంటు బిల్లులని పెంచని ప్రభుత్వం జనసేన–తెలుగుదేశం ఏర్పాటు చేస్తాయన్నారు. తామంతా కలిసికట్టుగా ఈ వై.సి.పి ని గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నామంటూ స్థానిక ప్రజలతో నినందించారు. ఈ కార్యక్రమంలో కోటిబోయిన సతీష్, అలి చిన్ని, హరిబాబు ఏసు, సాధనాల గంగాధర్, సతీష్, జగథ్, శ్రీకన్య, మాధవి, పుష్ప, సంధ్య, జ్యోతి, వాణి తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న వాసగిరి మణికంఠ



శతఘ్ని న్యూస్: గుంతకల్ పట్టణం, జనసైనికుడు యుగంధర్ కొడుకు గత కొద్ది సంవత్సరాలుగా మానసికంగానూ, శారీరకంగానూ ఎదుగుదల లేకపోవడంతో అనేకమంది డాక్టర్లను సంప్రదించిన ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో, మెరుగైన చికిత్స కోసం మరియు అబ్బాయి సంరక్షణ, సహాయార్థం ఒకసారి అబ్బాయిని పరామర్శించాలని జనసైనికుడు యుగంధర్ జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠను కోరగా ఆయన శనివారం వారి ఇంటికి వెళ్లి ఆ అబ్బాయి స్థితిగతుల గురించి ఆరా తీసి పరామర్శించి, తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం చేసి భవిష్యత్తులో మెరుగైన చికిత్స ఇప్పించడానికి తన వంతు సహకారం అందిస్తానని వారి కుటుంబానికి భవిష్యత్తులో జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం వాసగిరి మణికంఠ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయినా యుగంధర్ అన్న కొడుకుని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి సంరక్షించాలి అని మనవి చేశారు. అలాగే జనసైనికులు, జనసేన నాయకులు కూడా మన కుటుంబ సభ్యుల్లో ఒకరైన యుగంధర్ కుటుంబానికి తోచిన సహాయం అందించి మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, కసాపురం నంద, సుబ్బయ్య, కత్తుల వీధి అంజి జనసైనికులు అనిల్ కుమార్, మంజునాథ్, రానా, పరుశు, సూరి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ బాధితులకు తగిన న్యాయం చేస్తాం

శతఘ్ని న్యూస్: మంగళగిరి, బ్రహ్మానందపురంలో సిమెంట్ ఫ్యాక్టరీ బాధితులను కలిసిన మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు. కొన్ని రోజుల క్రితం తాడేపల్లి, బ్రహ్మానందపురం వాసులు తమ సమస్యలను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తెలియజేయాలని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని కలసి వినతి పత్రం అందించడం జరిగింది. బ్రహ్మానందపురంలోని సిమెంట్ ఫ్యాక్టరీ బాధితుల ఇళ్ళను శనివారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి చిల్లపల్లి శ్రీనివాసరావు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు గారితో స్థానికులు మాట్లాడుతూ ఇక్కడ అనేక సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నామని ఇక్కడ గతంలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణ నాటి నుంచి ఇక్కడే తమ పూర్వీకులు కూడా ఉండే వారని నాటి నుంచి ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదని ప్రస్తుత మీరైనా తమ భాధలను పరిష్కారం కావాలని మీరైనా మాకు న్యాయం చేయాలని కోరారు. అనేక అంశాలపై స్థానికులు వారి మనోభావాలు తెలియజేశారు. తమకు చేతనైనంత వరకు మీకు న్యాయం చేస్తానని చిల్లపల్లి శ్రీనివాసరావు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జగణాసుర పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకొందాం

శతఘ్ని న్యూస్: గుంటూరు, రాష్ట్రం గత ఐదేళ్లుగా జగణాసురుడు అనే రాక్షసుడి గుప్పిట్లో చిక్కి విలవిలాడుతోందని, జగణాసురిడి బారినుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని మాజీమంత్రి, టీడీపీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ నెల 28 న తాడేపల్లిగూడెంలో జనసేన–టీడీపీ పార్టీల ఆధ్వర్యంలో జరగనున్న భారీ బహిరంగ సభకు ప్రజాస్వామ్య వాదులంతా తరలిరావాలని ఆయన కోరారు. శనివారం జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో రూపొందించిన ఛలో తాడేపల్లిగూడెం గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు పాల్గొనే ఈ సభ రాష్ట్ర గతిని మారుస్తుంన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలు, అక్రమాల నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు ఒక్కటిగా ముందుకు సాగుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు వాక్ స్వంతత్ర్యాన్ని, భావ ప్రకటన స్వేచ్ఛను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం అంతా అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందని రాష్ట్రంలో మాత్రం జగన్ అరాచక రాజ్యాంగం అమలవుతుందని ధ్వజమెత్తారు. వైసీపీ నేతల దాష్టీకాలను, దౌర్జన్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజల్ని, ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రం అత్యంత ప్రమాదకర స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు విజన్, పవన్ కల్యాణ్ పోరాట స్ఫూర్తి రాష్ట్రానికి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయన్నారు. మేధావులు, సంఘ సంస్కర్తలు ఏకతాటిపైకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణకై కలిసి వారితో నడవాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి తాడేపల్లిగూడెంలో జరగబోయే సభకు టీడీపీ శ్రేణులు, జనసైనికులు తరలిరావాలని కన్నా లక్ష్మీనారాయణ కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్ళ వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, కొలసాని బాలకృష్ణ, నందూరి స్వామి, స్టూడియో బాలాజీ, బాలు, నాజర్ వలి తదితరులు పాల్గొన్నారు.

